


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 248 శనివారం, సెప్టెంబర్ 26 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం ఘనంగా






**హనుమకొండ, జోర్దార్ ప్రతినిధి:**
వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌కు చెందిన వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ జి. సమ్మయ్య ముఖ్య అతిథిగా, ముఖ్యోపన్యాసకుడిగా హాజరయ్యారు. ఈ ఏడాది "స్వస్థ భారత్--యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన" అంశంతో కార్యక్రమం నిర్వహించడం సముచితమని ప్రొఫెసర్ సమ్మయ్య పేర్కొన్నారు. యాంటీబయోటిక్స్‌ను విచక్షణారహితంగా వినియోగించడం వల్ల యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ పెరుగుతోందన్నారు. వైద్యుల సూచన లేకుండా మందులు వాడటం, చికిత్సను మధ్యలో నిలిపివేయడం ప్రధాన కారణాలని వివరించారు. వైరల్ జలుబు, ఫ్లూ వంటి వ్యాధులకు యాంటీబయోటిక్స్ వాడకూడదని సూచించారు. వైద్యుల సూచన మేరకుపూర్తి కోర్సును పాటించడం ద్వారా రెసిస్టె న్స్‌ను తగ్గించవచ్చన్నారు. చేతుల పరిశుభ్రత, టీకాలు, పారిశుద్ధ్యంతో అనేక ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. సరైన రోగికి, సరైన ఔషధం, సరైన మోతాదు, సరైన సమయంలో అందించడం ఫార్మసిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఫార్మసిస్టులు కేవలం మందులు పంపిణీ చేసే వారు కాదని, ఔషధ వినియోగంపై రోగులకు అవగాహన కల్పించే ఆరోగ్య నిపుణులని అన్నారు. క్లినికల్ ఫార్మసీ, పరిశోధన, ఔషధ తయారీ, నాణ్యత నియంత్రణ, ఫార్మకోవిజిలెన్స్‌లో విస్తృత అవకాశాలున్నాయని చెప్పారు. కృత్రిమ మేధస్సు, వ్యక్తిగత వైద్యం, ఫార్మాకోజెనోమిక్స్ వంటి ఆధునిక రంగాల్లో యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. పరిశోధనలో నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువలను పాటించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఫార్మసిస్టులు తమ సర్టిఫికెట్లను అద్దెకు ఇవ్వకుండా వృత్తి గౌరవాన్ని కాపాడాలని సూచించారు. "జ్ఞానంతో ఔషధం--బాధ్యతతో సేవ--ఆరోగ్యకరమైన సమాజం" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. అనంతరం విద్యార్థులు యాంటీబయోటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ డా. దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ డా. వాహిని రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.
అధ్యాపకులు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సనులత, డాక్టర్ మహేష్, డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ పావని, శృతి, రజిని, శివాని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### కేసీఆర్ భూములపై విచారణకు

# ప్రత్యేక కమిటీ




**హైదరాబాద్ :** భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పే ందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వు లు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు వారి కుటుంబసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించి ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్, ఇతర భూముల అక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఉత్తర్వులు జారీచేశారు. సంబంధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణసంబంధిత జీవోను బుధవారం జారీ చేసినప్పటికీ ఇది గురువారం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్? ఎ.శ్రీదేవసేనను కమిటీ ఛైర్?పర్సన్?గా నియమించారు. స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్? ల్యాండ్? రికార్డ్స్ శాఖల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్?గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు ఆయా భూములున్న జిల్లాలకు చెందిన కలెక్టర్‌లు సభ్యులుగా ఉంటారు. తుది నివేదిక ఇచ్చేలోగా అంశాల తీవ్రతను అనుసరించి మధ్యంతర నివేదికలను సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. రంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదారాబాద్? జిల్లాల్లో

# ఫార్మర్‌కే మిస్టరీ గానే.. ఫార్మర్ రిజిస్ట్రీ...!

- స్వీయ నమోదు చేసుకునే ఛాన్స్ ఏదీ?
- మీ-సేవా.. సీఎస్సీ.. ఏఈవో కార్యాలయాల చుట్టూ రైతుల పరుగులు!
- రైతుల ఇక్కట్లపై ప్రశ్నిస్తే..
- జోర్దార్‌కు ముఖం చాటేసిన కమిషనర్ అండ్ కో!






**(జోర్దార్ హైదరాబాద్ -- అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)**
రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ ఇప్పుడు రైతులకే కొత్త తలనొప్పిగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమ వివరాలు నమోదు చేయించుకునేందుకు రైతులు మీ–సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు), ఏఈవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కోసం రూపొందించిన రిజిస్ట్రీ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన సమయంలో.. రైతు తన మొబైల్ నుంచే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఎందుకు కల్పించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కేంద్రం నుంచి వచ్చే నజరానాలపైనే దృష్టా?**
రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అధికారులు.. కేంద్రం నుంచి వచ్చే నిధులు, ప్రోత్సాహకాలపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

**పథకాలన్నింటికీ కీలకమే!**
ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదయ్యే వివరాలు భవిష్యత్తులో పలు వ్యవసాయ సేవలు, సంక్షేమ పథకాలతో అనుసంధానం కానున్న నేపథ్యంలో.. ప్రతి అర్హత కలిగిన రైతు తన వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పంట కొనుగోళ్లు, ఎరువుల సరఫరా, పంట రుణాలు, పీఎం కిసాన్ తదితర సేవలు, పథకాల అమలులో రైతుల వివరాలు కీలకంగా మారనున్న నేపథ్యంలో.. రిజిస్ట్రీపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు చెబుతున్నారు.

**రైతుల ఇక్కట్లపై ప్రశ్నిస్తే.. స్పందనేదీ?**
రైతుల సమస్యలపై వివరణ కోరిన సమయంలో జోర్దార్‌కు ముఖం చాటేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందిరైతు కోసం తీసుకొచ్చిన వ్యవస్థలో రైతే ఇబ్బంది పడుతున్న పరిస్థితి మారాలని.. కార్యాలయాల చుట్టూ తిప్పే విధానం కాకుండా, రైతు ఇంటి నుంచే సేవలు పొందేలా ఫార్మర్ రిజిస్ట్రీని సులభతరం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు

# నిద్ర పట్టనివ్వడం లేదు



**న్యూ ఢిల్లీ :**
బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్నా రు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని అమిత్? షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే–203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు.' 'దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ. 1,78,000 కోట్లను దాటింది. 2013–14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే–203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది." –అమిత్ షా,కేంద్ర హోంశాఖ మంత్రి
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్? షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్? గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్? తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్? అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### తప్పు చేసిన జూనియర్ లెక్చరర్‌ను

# కాపాడుతున్న ప్రిన్సిపాల్..?

- బాధిత అమ్మాయికి న్యాయం చేసేది లేదా?
- మూడు రోజులుగా ప్రిన్సిపాల్ సెల్ సైలెంట్ మోడ్‌లోకి ఎందుకు వెళ్లింది?
- లెక్చరర్ పై దేహ శుద్ధి చేసిన విషయాన్ని ప్రిన్సిపాల్ ఎందుకు దాచారు?
- విచారణ జరిపిస్తామంటున్న ఇన్‌చార్జి ఆర్‌జేడీ గోపాల్‌రావు

**హనుమకొండ జోర్దార్ నిఘా బృందం**
హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ జూనియర్ లెక్చరర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గతంలో పోక్సో కేసులో అరెస్టయి జైలుకు వెళ్లిన ఒక జూనియర్ లెక్చరర్ తన బుద్ధిని మార్చుకోలేదని, మరోసారి ఈ నెల 10వ తేదీన కళాశాల మూడో అంతస్తులోని స్టోర్ రూమ్‌లో ఓ అమ్మాయిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని బాధిత బాలిక అదే రోజు హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వెంటనే లెక్చరర్‌ను సస్పెండ్ చేసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరినట్లు తెలుస్తోంది. అనంతరం ఈ నెల 11వ తేదీన జరిగిన వెల్‌కమ్ పార్టీ కార్యక్రమంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని బాధిత బాలిక ఆశించినట్లు సమాచారం. అయితే తప్పు చేసిన జూనియర్ లెక్చరర్‌కు ప్రిన్సిపాల్ మద్దతు ఇచ్చారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత మంగళవారం విద్యార్థి సంఘాల నాయకులు కళాశాలకు వెళ్లి ఆరోపణలు ఎదుర్కొంటున్న లెక్చరర్‌కు దేహశుద్ధి చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ఈ వ్యవహారాన్ని ప్రిన్సిపాల్ బయటకు రాకుండా దాచిపెట్టారని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తాను రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నానని చెప్పి సుమారు 15 రోజులుగా అమ్మాయికి జరిగిన అన్యాయాన్ని దాచిపెట్టడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని వరంగల్ ఇంటర్మీడియట్ బోర్డు ఇన్‌చార్జి ఆర్‌జేడీ గోపాల్‌రావు తెలిపారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విషయం తనకు ఇప్పటివరకు ప్రిన్సిపాల్ తెలియజేయలేదని ఇన్‌చార్జి ఆర్‌జేడీ గోపాల్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రిన్సిపాల్ సెల్ 24 గంటలు అందుబాటులో ఉండాల్సి ఉండగా, సెల్‌ను సైలెంట్ మోడ్‌లో పెట్టుకోవడం, తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. ఈ నెల 10వ తేదీన అమ్మాయికి జరిగిన సంఘటన గురించి తనకు గురువారం రాత్రి ప్రిన్సిపాల్ తెలిపారని చెప్పారు. దీనిపై సమగ్ర నివేదిక తయారు చేసి ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, ప్రభుత్వానికి సమర్పిస్తామని, తప్పు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఆర్‌జేడీ గోపాల్‌రావు జోర్దార్ ప్రతినిధికి తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వ కళాశాలలకు వచ్చి చదువుకునే అమ్మాయిలకు రక్షణ కల్పించాల్సిన లెక్చరర్లే లైంగిక వేధింపులకు పాల్పడితే వారిని ఎవరు కాపాడుతారని మహిళా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వెంటనే ప్రిన్సిపాల్, లెక్చరర్‌ను సస్పెండ్ చేయకపోతే ధర్నా చేస్తామని మహిళా సంఘం నేత రాధాబాయి హెచ్చరించారు.

### సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి

# ఈడీ నోటీసులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :**
శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ. 2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఆధారంగా ఈడీ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రూ. 161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మరో విడతలో రూ. 12.6 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణను 2024లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## జీ.ఓ. 21పై క్వాజీడీఎల్‌ఏ అభ్యంతరం.. అర్హుల ప్రయోజనాలకు

# గండమంటూ ఆరోపణలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (జోర్దార్ ప్రతినిధి)**

అర్హతలు, సీనియారిటీ, సేవా నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల అర్హులైన అధ్యాపకులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ (క్వాజీడీఎల్‌ఏ) ఆందోళన వ్యక్తం చేసింది. డిగ్రీ కళాశాల సర్వీసులో కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ప్రయోజనాల కోసం జూనియర్ లెక్చరర్ సేవను పరిగణనలోకి తీసుకునేలా జారీ చేసిన జీ.ఓ.ఎం.ఎస్. నం. 21/2026పై సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. అర్హత కలిగిన జూనియర్ లెక్చరర్లకు నోషనల్ సీనియారిటీ కల్పించాల్సి ఉండగా, జూనియర్ లెక్చరర్ సేవను సీఏఎస్ కోసం లెక్కించడం ద్వారా సీనియారిటీ, ఆర్థిక ప్రయోజనాల్లో అసమానతలు ఏర్పడతాయని పేర్కొంది. 2010 డీపీసీ రెండో దశ, 2013 ప్రమోషన్ బ్యాచ్‌లకు చెందిన కొందరికి, 2010 డీపీసీ మొదటి దశలో ప్రమోషన్ పొందిన 1998, 2001, 2002, 2004 బ్యాచ్‌లకు చెందిన అర్హత కలిగిన జూనియర్ లెక్చరర్ల కంటే అధిక ఆర్థిక ప్రయోజనాలు కలిగే పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించింది. సేవా నిబంధనలు, యూజీసీ నిబంధనలు, సీఏఎస్ ప్రయోజనాలు, ప్రత్యక్ష నియామకం పొందిన అధ్యాపకుల సేవా ప్రయోజనాల పరిరక్షణ కోసం తమ సంఘం ప్రభుత్వానికి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు క్వాజీడీఎల్‌ఏ తెలిపింది. ఇదే సమయంలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలకు చెందిన టీజీసీజీటీఏ ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి నాయకత్వంలోని ప్రమోటీ సంఘం అర్హతలు, సీనియారిటీ, సేవా నిబంధనలకు సంబంధించిన అంశాల్లో నిబంధనలను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తోందని ఆరోపించింది. కమిషనరేట్ స్థాయిలో అనధికారిక ప్రభావం, అక్రమ చెల్లింపులు, రాజకీయ మధ్యవర్తుల ద్వారా ప్రభావం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొంది. జీ.ఓ. 21 రూపకల్పనలో రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డితో జరిగిన సంప్రదింపులు ప్రభావం చూపాయని కూడా సంఘం ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత సంఘం లేదా వ్యక్తుల వివరణను క్వాజీడీఎల్‌ఏ ప్రకటనలో పొందుపరచలేదు. అర్హత, సీనియారిటీ ఆధారంగా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుని అర్హులైన అధ్యాపకులకు న్యాయం చేయాలని సంఘం ప్రభుత్వాన్ని కోరింది.




## ప్రజలకు రూల్స్.. అధికారుల

# ఫ్లెక్సీకి మినహాయింపులా?




**జమ్మికుంట:**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు, వ్యాపారులకు నిబంధనలు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్న జమ్మికుంట మున్సిపల్ అధికారుల తీరుపై ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలు ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్న అధికారులు.. అదే నిబంధనలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలకు కూడా వర్తింపజేస్తున్నారా? అనే చర్చ పట్టణంలో మొదలైంది. వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ ఈ చర్చకు కేంద్రంగా మారింది. ఈ ఫ్లెక్సీపై వినాయకుడి చిత్రంతో పాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల ఫొటోలు ఉండగా, కింద భాగంలో మున్సిపల్ కమిషనర్ పేరు కూడా ముద్రించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాస్టిక్, పీవీసీతో తయారు చేసే కొన్ని రకాల బ్యానర్లపై ఆంక్షలు ఉన్నాయి. ముఖ్యంగా వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్, పీవీసీ బ్యానర్ల విషయంలో నిబంధనలు ఉన్న నేపథ్యంలో.. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీ ఏ మెటీరియల్‌తో తయారు చేశారు? దాని మందం ఎంత? నిబంధనలకు అనుగుణంగా ఉందా? అనే విషయాలపై స్పష్టత అవసరమని స్థానికులు అంటున్నారు.ప్రజలకు ప్లాస్టిక్ వినియోగంపై నిబంధనలు చెబుతున్న మున్సిపల్ అధికారులు తమ కార్యక్రమాల్లోనూ పర్యావరణహిత మెటీరియల్‌నే ఉపయోగించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఈ ఫ్లెక్సీని ఎవరి అనుమతితో ఏర్పాటు చేశారు? ఉపయోగించిన మెటీరియల్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉందా? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు సామాన్యులైనా, ప్రభుత్వ సంస్థలైనా ఒకే విధంగా అమలు కావాలని, ప్రజలకు చెప్పే నిబంధనలను ముందుగా ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆత్మగౌరవ భవణాలు, మేడారం జాతరలో, 2004 లో జరిగిన ఒప్పందం సాదించేవరకూ సమరశీల ఉధ్యమాలకు నాయిబ్రాహ్మణులు సిద్ధం కావాలి



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25**

ములుగు జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఎ క్యాంప్ ఆఫీస్ ప్రాంగణంలో జరిగిన అత్యవసర సమావేశంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు మధ్దూరు రాములు జిల్లా అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్న కుమార్ కార్యదర్శులు ముత్యాల ప్రకాష్ ములుగు జిల్లా కేంద్రంలో ఏటూరునాగారం మేడారం లో నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్స్, (ఆత్మగౌరవ భవణాలు) మేడారం జాతరలో 2004 లో జరిగిన ఒప్పందాలను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ (సీతక్క) సహకారం తో సాదించుకునే వరకూ, జిల్లాలోని నాయిబ్రాహ్మణలు సమరశీల సంఘటిత ఉధ్యమాలకు సిద్ధం కావాలని పిలపునిచ్చారు, ఈ సమావేశంలో పాల్గొన్నవారు, జిల్లా కోశాధికారి దుబ్బాక ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రాజు,మధ్దూరు రాజు,అన్నం తిరుపతి, కురిమిల్ల సంపత్, జంపాల చంద్రశేఖర్, దేవరకొండ వేణు,మర్రిపెల్లి కిషన్,నవీన్, తదితరులు,

## వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

- తెలంగాణ ఆత్మగౌరవం కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన మహనీయుడికి ఇదే సముచిత గౌరవం
- 27న జరగబోయే బాపూజీ జయంతి సందర్భంగా సీఎం ప్రకటన చేయాలి
- పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25**

తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టాలని పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కొండా లక్ష్మణ్ బాపూజీ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరారు. ఈ నెల 27న బాపూజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలు, తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా బాపూజీ చాటిచెప్పారన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సమాజానికి కాకుండా ఆయన సేవలు పద్మశాలి సమాజానికి గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభిస్తుందన్నారు.

## భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం తొలి వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం



**బాలానగర్ సెప్టెంబర్ 26** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం తొలి వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ సంఘం ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పటోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సంఘం కమిటీ సభ్యులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం నిర్వహించనున్న సంఘం తొలి వార్షికోత్సవ సమావేశం, కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబును ప్రత్యేకంగా ఆహ్వానించారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సంక్షేమ సంఘం నిరంతరం పనిచేస్తోందని ప్రతినిధులు తెలిపారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీ వాసులను, ప్రజాప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్‌బాబును కలసి ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కమిటీ సభ్యులు వెంకటేష్ యాదవ్, చందిరి కొండల్‌రెడ్డి, రమేష్ యాదవ్, నాగేశ్వర్‌రావు, నరేష్‌కుమార్, మధు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ సంక్షేమ సంఘం తొలి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించ నున్న కార్యక్రమానికి మంత్రి హాజరై సభ్యులు, కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు..

# సార్..ఇది కాస్త చదవండి సార్

పవన్ పది తో..చదువు కు ఫుల్ స్టాప్ పెట్టి దొరికిన పని చేసుకుంటూ.. ఊళ్ళో నే కాదు ఉంటున్నాడు. కిషోర్ హైద్రాబాద్ లో బి టెక్ రెండో సంవత్సరం చదువుతూ..సెలవుల్లో ఊరికి వచ్చాడు.రఘు ఇంటర్ చదివి, ఊళ్లో రాజకీయాలు చే/చూస్తూ..ఊరిని వదల్లేదు.
ఈ ముగ్గురు ఒకే స్కూల్ లో..ఒకే బెంచ్.
ఇదిలా ఉండగా..
ఒక రోజు..
కిషోర్ ఎప్పుడు వచ్చినవ్ హాస్టల్ నుంచి.
సెంటర్ కు పోయి చాయ్ తాగుదామ్ పా..రా..
అంటూ..
ఇంట్లో ఓ దినపత్రిక సదువుతున్న దోస్తును..
లాక్కెళ్లాడు.
"ఏ నేను రాన్రా..బై.." అంటుంటే
అబ్బా బి టెక్ టెక్కా అంటూ..
వెటకారం చేశాడు.
చేసేది ఏమి లేక.
సరే పోదాం పా అని వెళ్ళాడు.
దారిలో..
రఘు కలసి ..
ఏంరో..
ఇద్దరే పోతుర్రు.
నేను వద్దా ..
అంతే రా..అంతే..అంటుంటే..
సరే..రా..అంటూ..
తీసుకెళ్లారు.
ఊరి చివర ..
ఓ టీ స్టాల్ పక్కనే కల్వర్ట్ ఉంది.
పవన్ చాయ్ చెప్పి..
దా.. ఆడ కూసుందాం అని
కల్వర్ట్ పై కూర్చున్నారు.
అన్నా ఇదిగో చాయ్
అంటూ
టీ స్టాల్ అబ్బాయి.
3 చాయ్ లు తెచ్చి ఇచ్చాడు.
పవన్ మెల్లిగా.. జేబులోనుంచి
సిగరెట్ తీసి ముట్టించాడు.
ఏశీది..బే..
ఈ అలవాటు ఎప్పటినుంచి.
అని అడిగాడు కిషోర్.
ఏ..సిగరెట్ తాగక పోతే..
పొట్టి లు సూడర్ రా బై అన్నాడు.
ఏంది ..
పొట్టి లా?!అని అడిగాడు
అదేరా.. పోరీలు..అన్నాడు పవన్.
ఇపుడు టైమ్ ఎంతయ్యింది.
4 కదా
ఇంకో 5,10 నిమిషాల్లో
స్కూల్ పోరీలు మన ముంగటి నుంచి పోతాయి
సూడు..
సూపర్ ఉంటది రా. అన్నాడు పవన్.
ఏ నేను ఇంటికి పోత బే..
ఇట్ల మస్తు పని ఉంది అన్నాడు కిషార్.
అంటే..నేను ఆవారా గాన్ని
నువు ఆఫీసర్ వా..
కూసో రా.. కూసో ..
రగ్గాడు కూడా ఉండు కదా అన్నాడు..పవన్
చేసేది ఏమి లేక..
అలా కూర్చున్నాడు.
ఓ పది నిమిషాలు అయ్యాక
కొంతమంది అమ్మాయి లు
స్కూల్ నుంచి ఇంటికి వెళ్తూ..
కల్వర్ట్ వరకు వచ్చారు.
క్యా.. జానూ..
అంటూ..
ఓ అమ్మాయి వైపు చూసి
కామెంట్ చేసాడు పవన్.
అమ్మాయి లు ఇళ్లకు చేసుకున్నారు.
ఈ ముగ్గురు కూడా కల్వర్ట్ పై నుంచి వెళ్లి ఎక్కడి వాళ్ళు అక్కడికి చేరుకున్నారు.
ఓ అరగంట తర్వాత..
కిషోర్ వాళ్ళ నాన్న ఫోన్ మోగింది.
నేను పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతున్నా..
మీ అబ్బాయి ని తీసుకుని స్టేషన్ కు రండి అని హుకూమ్

ఒకే సార్ వస్తున్నాం.
అంటూ
కొడుకు ను వెంటబెట్టుకుని
స్టేషన్ వెళ్ళాడు మధు.

ఏం రా..
మిగతా ఇద్దరు ఏరీ..
అంటూ..
గదమాయించాడు.ఎస్ ఐ.

ఏ మయ్యింది సార్.
అని అడిగాడు మధు.

మీ అబ్బాయి సర్పంచ్ కూతురుతో..
ఏమన్నాడో అడగండి.
అని ఉల్టా ప్రశ్నించారు.
ఏంది రా అయ్యా..
ఈ కిరికిరి
అన్నాడు మధు.
నాన్న ఇంతకు ముందు
చాయ్ స్టాల్ దగ్గర
పవన్ ఇలా చేశాడు.
అని జరిగింది చెప్పాడు కిషోర్.
ఏయ్ 203 ఈ పోరని డీటెయిల్స్ తీసుకో అని
ఆర్డర్ చేశాడు ఎస్ ఐ.
సార్ .. సార్
కాస్త ఆగండి సార్.
మా అబ్బాయి తప్పు చేయడు.
ఏదో మిస్ అండర్ స్టాండింగ్.
అని చెప్పాడు.మధు.
సరే
ఆ ఇద్దరు దొరికేవరకు
వీణ్ణి వదలకండి
అని
చెప్పి వెళ్ళిపోయాడు ఎస్ ఐ.
వాళ్ళ ఫోన్ లు స్విచ్ ఆఫ్ అయ్యాయి.
రాత్రి అయ్యింది.
వాళ్ళు దొరకలేదు.
వీళ్లు స్టేషన్ లో నే ఉన్నారు.
రాత్రి 11 గంటలకు
సార్..ఆ ఇద్దరు దొరికిర్రు సార్
అని ఓ పి సి చెప్పాడు.
ఆ ఇద్దరు
ఓ పెద్ద మనిషి ని వెంట బెట్టుకుని స్టేషన్ వచ్చారు.

వీళ్ల ముగ్గురి పై
ఈవ్ టీజింగ్ కేసు నమోదు చేయండి అని
చెప్పాడు ఎస్ ఐ.
సార్ నాకు ఏమి తెలియదు సార్.
నేను నిన్ననే హాస్టల్ నుంచి వచ్చాను.
అని చెప్పాడు.
మరి ఈ బాడకావ్ ల తో ని
నీ దోస్తానా ఏంది.
అని అడిగాడు ఎస్ ఐ.
అప్పుడే స్టేషన్ కు వచ్చిన ఓ విలేకరి
ఏంది సార్ ఏమయ్యింది అని అడిగాడు.
వీళ్ల పై ఈవ్ టీజింగ్ కేసు అని చెప్పాడు.

కింద మీద పడి
మధు తన కొడుకును ఇంటికి తీసుకెళ్లాడు.

మరుసటి రోజు
పక్క ఊళ్ళో ఉన్న ఓ మిత్రుడు వద్దకు
తీసుకెళ్ళాడు మధు తన కొడుకును.
ఏమ్ హీరో..
హౌ ఆర్ యూ..
మీ నాన్న నేను ఫ్రెండ్స్
జరిగింది చెప్పాడు మీ నాన్న.

చెడు సావాసం వల్ల
ఎలాంటి సమస్యలు మెడకు చుట్టుకొనే
అవకాశం ఉంది.
నీకు ఇది ఓ ఎక్స్ పీరియన్స్ అండ్ ఎగ్జాంపుల్
అని వివరించాడు.
బాగా చదివి కలెక్టర్ ఐతే..
నిన్ను
నిల్చోబెట్టి
ఆవారా..
పోకిరి
జులాయి
గా ట్రీట్ చేసిన పోలీస్ లే.
నీకు సెల్యూట్ కొడతారు..
లేదా
ఏదో ఒక తప్పు నీ పై తోసి
బొక్కలు విరిగేలా కొడతారు
ఏది కావాలో డిసైడ్ చేసుకో అని చెప్పారు.
డిగ్రీ ఫైనలియర్ లో నే సివిల్స్ రాసి.
కలెక్టర్ అయ్యాడు..కిషోర్.

ఓ రోజు యాదృచ్ఛికంగా
తనను స్టేషన్ లో నిలబెట్టిన ఎస్ ఐ ను..
ఇన్స్పెక్టర్ గారు.. ఎలా ఉన్నారు.
అని పలకరించారు
సార్..మీరు
అని అంటుంటే
నేను చేయని తప్పు కు నన్ను
స్టేషన్ లో.. అర్థరాత్రి వరకు
ఉంచారు.గుర్తుందా అని అడిగాడు.
సార్..మీరా..
×'ఎ ఒశీతీఱ సార్ అన్నాడు.
మీరు పోలీసులు
అల్లరి చిల్లర గా..జులాయి గా తిరిగే వాళ్లకు
ఒక్క సారి కాదు పది సార్లు కౌన్సిలింగ్
ఇవ్వండి.
అంతే తప్ప
ఎవరో చేసిన మిస్ టెక్ కు మరొకరి ని బాధ
పెట్టడం తగదు అని చెప్పాడు.
సార్ మీరు టైమ్ ఇస్తే..
యూత్ తో ఓ మీటింగ్ ఏర్పాటు చేస్తా.
మీరే ఓ 4 మంచి మాటలు చెప్పండి అన్నాడు.

ఓ రెండు వారాల తర్వాత
యువత కు వ్యక్తిత్వ వికాస అవగాహన అనే
కార్యక్రమానికి
హాజరయ్యారు కిషోర్ కలెక్టర్ హోదాలో..
కార్యమానికి కొందరు ఎంపిక చేసిన లీడర్లు
వచ్చారు.

వాళ్లను ఉద్దేశించి కిషోర్..
నేను కలెక్టర్ హోదాలో ఇక్కడికి వచ్చినా..
ఈ జిల్లా కు చెందిన వ్యక్తి గా నే చెప్తున్నా.
మీరు మీ తల్లి దండ్రుల గౌరవానికి భంగం
కలిగిలా
మీ ప్రవర్తన మీ నడత ఉంటే..
అది మీకే నష్టం
ఫలానా వాడు మీ అబ్బాయి అంట కదా
అని
తెలిసిన వాళ్లు అంటుంటే
తల్లి దండ్రులు మురిసిపోవాలి
అని చెప్పి ముగించాడు.
ఈ విషయం లో..
స్థానిక నాయకులు కూడా..
కాస్త టైమ్ తీసుకుని
యూత్ ను ఓ గాడి లో పెట్టాలి అని కోరారు.

ఓ ప్రముఖ ఆంగ్ల దిన పత్రిక
ఎ మ్యాన్ ఆన్ మిషన్ అని కిషోర్ గురించి.
ప్రత్యేక కథనం ప్రచురించింది.

పవన్ తో ఓ మధ్య తరహా పరిశ్రమ ఏర్పాటు చేయించాడు కిషోర్.
రఘు..మూడు సార్లు సర్పంచ్ గా అదే ఊరికి కొనసాగుతున్నాడు.
కల్వర్ట్ వద్ద ..
దయచేసి పిల్లల్ని అతి గారం తో ..పాడు చేయకండి.
అశ్రద్ధ చేయకశీడి అని..
ఓ ఫ్లెక్సీ పెట్టించారు.
ఆ ఊరికి చెందిన అమ్మాయిలు ఇది మా ఊరు అని గర్వంగా చెప్పుకుంటున్నారు.



మాచన రఘునందన్
పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్
డిప్యూటీ తాశిల్దార్
టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత

## పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన దొంతుల శ్రీనివాస్



**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**టేకుమట్ల మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన లద్దునూరి సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మాతృశ్రీ ఫౌండేషన్ తరపున 25 కిలోల బియ్యం అందజేసి నివాళులర్పించారు.

అలాగే ఏంపేడు గ్రామానికి చెందిన బొల్లి రాజయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాఘవాపూర్ సర్పంచ్ అంబాల కిరణ్, టేకుమట్ల మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు ఆరకొండ రాజయ్య, మండల ఎస్సీ సెల్ నాయకుడు పారణంది రాములు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో కోతుల బెడద



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:** శాంతినగర్‌లో కోతుల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కోతులు ఇళ్లలోకి ప్రవేశిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని స్థానికులు తెలిపారు.

చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారని పేర్కొన్నారు.కోతుల బెడదను నివారించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, కోతులను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారికి ఆశీర్వాదం



**భూపాలపల్లి, జోర్దార్ ప్రతినిది:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కుమార్తె సారీ ఫంక్షన్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, సీనియర్ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగభద్రకు జలకళ.. రైతుల్లో ఊరట



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:** కర్ణాటకలో కురిసిన వర్షాలతో అయిజ మండలంలోని తుంగభద్ర నదికి వరద నీరు చేరింది. శుక్రవారం ఉదయం స్వల్పంగా ప్రారంభమైన నీటి ప్రవాహం సాయంత్రానికి క్రమంగా పెరిగింది. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో తుంగభద్రలోకి భారీగా నీరు చేరుతున్నట్లు స్థానికులు తెలిపారు.వరద నీరు రాజోలి మండల కేంద్రం సమీపంలోని సుంకేసుల జలాశయానికి చేరడంతో ఇన్‌ఫ్లో 12 వేల క్యూసెక్కులకు చేరినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో తుంగభద్ర పరివాహక ప్రాంతంలోని రైతుల్లో కొంత ఊరట నెలకొంది. సాగునీటికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయన్న ఆశాభావం రైతుల్లో వ్యక్తమవుతోంది.

## పావని మృతదేహానికి ఎమ్మెల్యే విజయుడు నివాళి



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**అయిజ మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన మాల పావని (20) గురువారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అయిజలోని మాల నర్సింహులు నివాసానికి చేరుకుని పావని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ వేమారెడ్డి, నాగన్న గౌడ్, మౌల, కౌన్సిలర్ శివ, డాక్టర్ కృష్ణ, భద్రయ్య, జోల్ల బ్బాయి, మత్తలి, లెనిన్ బాబు, అశ్వ మారెప్ప, వడ్ల వీరేష్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో అంగన్వాడీ కేంద్రం పాఠశాల ఆవరణలో నీటిమయం

**ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:**చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి స్వర్ణ శగ్రామ పంచాయతీ ప్రధాన వీధిలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ ఇటీవల కురుస్తున్న వర్షాలతో నీటిమయంగా మారింది.ఏళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## కొత్త బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి పాల్గొనాలి




**మంచిర్యాల,జోర్దార్ జిల్లా ప్రతినిధి:**కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న 16వ విడత బొగ్గు గనుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. 16వ విడతలో 25 బొగ్గు బ్లాకులను వేలానికి ఉంచినట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

మంచిర్యాలలో జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ సింగరేణికి కొత్త గనులు రావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు, కార్మికులకు భద్రత పెరుగుతాయని పేర్కొన్నారు. కోయగూడెం ఓసీపీ-3, బెల్లంపల్లి సమీపంలోని శ్రావణపల్లి తదితర బ్లాకులు సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాళ్లబండి రాజన్న, పుదారి నర్సయ్య, ఏ. గంగయ్య, శేషంకరావు, పోతురాజుల చంద్రయ్య, రెడ్డన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా సాయికృష్ణ





**హుజురాబాద్, జోర్దార్ ప్రతినిధి:**వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా హుజురాబాద్‌కు చెందిన సీనియర్ పాత్రికేయుడు నిమ్మటూరి సాయికృష్ణ నియమితులయ్యారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఐలమ్మ జయంతి ఉత్సవాల కోసం బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కమిటీలో ఆయనకు స్థానం లభించింది.ఈ నెల 26న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సాయికృష్ణ తెలిపారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సాయికృష్ణ నియామకంపై రజక సంఘం నాయకులు కొండపాక శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, సారయ్య, పోచయ్య, శంకర్, బోరింగ్ వెంకటరజం, గోపు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బీజేపీ శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# జూపాక మైసమ్మ చెరువులో మొసలి కలకలం



**జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ మండల పరిధిలోని జూపాక గ్రామంలో మైసమ్మ చెరువులో మొసలి ప్రత్యక్షం కావడంతో స్థానికంగా కలకలం రేగింది చెరువులో మొసలి సంచరిస్తుందని సమాచారం తెలియడంతో గ్రామస్తులు రైతులు పశువుల కాపరులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు పశువుల కాపరులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం శుక్రవారం పశువులను మేపేందుకు చెరువు సమీపానికి వెళ్ళగా నీటిలోని తామర తుప్పల మధ్య భారీ మొసలి కనిపించింది దీంతో వారు భయంతో అక్కడ నుంచి వేణు తిరిగారు .అనంతరం ఈ విషయం గ్రామంలో తెలియడంతో స్థానికులు అప్రముత్తమయ్యారు గత రెండు రోజులుగా చెరువులో మొసలి సంచరిస్తుందన్న ప్రచారం గ్రామంలో జోరుగా సాగుతోంది దీంతో స్థానిక జాలర్లు చెరువు పరిసరాల్లో గాలించినప్పటికీ మొసలి ఆచూకీ లభించలేదు తాజాగా పశువుల కాపరుల కంటపడటంతో చెరువులో మొసలి ఉన్న విషయం నిజమేనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు చెరువులో మొసలి సంచరిస్తుందటంలో రైతులు పశువుల కాపరులు అటువైపు వెళ్లేందుకు జరుగుతున్నారు పశువులను మేపేందుకు వెళ్లే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా చెరువులోకి వెళ్లేవారు నీటి సమీపంలో ఉండే పశువులకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొంటున్నారు ఏదైనా ప్రమాదం జరగకముందే అటవీ శాఖ అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు చెరువులో మొసలి సంచారాన్ని గుర్తించి దానిని సురక్షితంగా బంధించి జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కాసిపేట గురుకుల విద్యార్థులు



**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**మంచిర్యాల జిల్లా కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు, రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు, కళాశాల ప్రిన్సిపాల్ పి, సంతోష్ కుమార్ తెలిపారు.
ఇటీవల మందమర్రి సెవెన్ ఆఫ్ హోప్స్ హైస్కూల్లో నిర్వహించిన అండర్ 19 ఎస్జిఎఫ్ ఫుట్బాల్ పోటీలలో ఎం విగ్నేశ్వర్, జి, కార్తీకులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులను పిడి కె, హరీష్, పి ఈ టి, ఏ రాజేందర్, ఉపాధ్యాయులు, తదితరులు, ఘనంగా సన్మానించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గానికి ఘన సన్మానం





**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి,సెప్టెంబర్ 26:** హుజురాబాద్ పట్టణంలో గణపతి నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేసిన గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విష్ణుదాసు గోపాల్‌రావు, గౌరవ సలహాదారులు మంచికట్ల మురళి, కళ్లెపు సుధాకర్‌రావు, గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిమజ్జనం అనంతరం ఉత్సవ సమితిని ప్రత్యేకంగా పిలిచి సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారని తెలిపారు. కార్యక్రమంలో జరిగిన మంచి, చెడు, లోటుపాట్లను సమీక్షించుకోవడం ద్వారా భవిష్యత్ ఉత్సవాల్లో వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. హుజురాబాద్‌లో గణపతి నిమజ్జనం ఎన్నడూ లేనివిధంగా సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మండపాల నిర్వాహకులతో చర్చించడం వల్ల ప్రతి ఒక్కరూ సూచనలను పాటించారని పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసినప్పటికీ సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు 12 గంటల పాటు గణపతి విగ్రహాలు ఊరేగింపుగా తరలివచ్చాయని తెలిపారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడంలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బందితో పాటు ఆర్డీఓ జలకుమారి, తహసీల్దార్ నరేందర్, ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ సమష్టిగా పనిచేయడంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతమైందన్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లు నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిమజ్జన ఏర్పాట్లలో విశేషంగా పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని కూడా సత్కరించారు.
చైర్పర్సన్ సుహాసిని మాట్లాడుతూ.. నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీ 200 శాతం అంకితభావంతో పనిచేసిందని, వారి సహకారం మున్సిపల్ పాలకవర్గానికి ఎంతో దోహదపడిందని అన్నారు. సమితి అందించిన సేవలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను కూడా ఇదే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి సహకారం అవసరమని పేర్కొన్నారు.
అనంతరం నిమజ్జన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చైర్పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కన్నన్ దుర్గైరాజు, నల్లగోని రాకేష్, కోరపల్లి సురేష్, సలహాదారులు అంకతి వాసు, కనకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అయిత సందీప్, పంజాల సతీష్, కోశాధికారి కొమురవెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులు భూసారపు శ్రీనివాస్, ఆకుల సదానందం, నూనె సదానందం, కందుల సందీప్, నాగకోయల్ కార్ సుమన్, మేకల మల్లేష్, మేకల తిరుపతి, కొమురవెల్లి రాజు, దామెర అనురాగ్, సందమల్ల బాబు, పాషా సౌండ్స్ ఉల్ఫత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దంపల్లిలో శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ ఆలయ అభివృద్ధి, నిర్మాణం, నిర్వహణ కోసం నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ సర్పంచ్ వ్యాసనవేని శ్రీలేఖ సతీష్ రావు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా బేతు మల్లయ్య, అధ్యక్షుడిగా పైడిపల్లి కిరణ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శాస్త్రాల రాజ్‌కుమార్, గోనే శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పాక హరీష్, కార్యదర్శిగా పల్లె రమేష్, సహాయ కార్యదర్శిగా బొల్లికొండ వెంకటేష్, కోశాధికారిగా ఆడెపు రవి, సలహాదారుగా శాస్త్రాల తిరుపతి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొడారి కుమార్, కన్నూరి రమేష్, శాస్త్రాల పైడి, చిట్యాల మహేష్, జక్కుల కుమార్, కమ్మగోని రమేష్ ఎంపికయ్యారు.
శ్రీ అభయాంజనేయ ఆలయ అభివృద్ధి, నిర్మాణ పనుల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.
ఆలయ అభివృద్ధికి గ్రామస్థుల సహకారం అవసరమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**హసన్‌పర్తి, జోర్దార్ ప్రతినిధి:**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హసన్‌పర్తిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద హసన్‌పర్తి గౌడ సంఘం, గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అరూరి రమేష్, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే వివి ధ పార్టీల నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వల్లాల శ్రీకాంత్ గౌడ్, మెరుగు త్రిలోక్ గౌడ్, వల్లాల శ్రీను గౌడ్, బీమగాని సుమన్ గౌడ్, వల్లాల సతీష్ గౌడ్, ఆరెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
గౌడ కులస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నేలవాలిన పత్తి, వరి పంటలు

**(ఇల్లందకుంటజోర్దార్ విలేఖరి)**శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ,
ఎల్‌నినో ప్రభావంతో సరైన సమయంలో వర్షాలు కురవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కరీంనగర్ జిల్లా రైతాంగం, ఎట్టకేలకు వర్షాలు కురవడంతో పంటలు సాగు చేసింది. అయితే గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలులు రైతులను మరోసారి తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పత్తి చేనులు, వరి పొలాలు నేలవాలడంతో రైతులు నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.
వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారు. పత్తి, వరి పంటల కోసం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. పంటలు చేతికందే దశకు చేరుకున్న సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాల్లో పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు దెబ్బతినడంతో పాటు దిగుబడులు తగ్గే ప్రమాదం ఏర్పడింది.
ఇప్పటికే వాతావరణ పరిస్థితుల కారణంగా సాగులో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు తాజా వర్షాలు మరింత నష్టాన్ని కలిగించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నేలవాలడంతో నష్టం ఎంతమేర జరిగిందనే దానిపై ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా అంచనా వేయాల్సిన అవసరం ఉందని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించాలి

భారీ వర్షాలు, ఈదురుగాలులతో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు.
రైతుల పంట నష్టాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.
పంట నష్టాలపై తక్షణమే సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము ప్రభుత్వాన్ని కోరారు.

# కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి



**హుజురాబాద్, జోర్దార్ ప్రతినిధి:**దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం, ఓట్ల కోసం భక్తిని వాడుకోవడం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తగదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. హుజురాబాద్ గణేష్ నిమజ్జనంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.
నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని కౌశిక్ రెడ్డి తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు.
సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్, మేకల తిరుపతి, సదానందం, పుల్ల రాధ, కాజీపేట శ్రీనివాస్, ములుగు రాధ, ఇమ్రాన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన డీఎంహెచ్ఓ




**హనుమకొండ, జోర్దార్ ప్రతినిది:**వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పెద్దమ్మగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ పర్యవేక్షించారు.
వృద్ధులకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, మందుల పంపిణీని పరిశీలించారు. వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, డాక్టర్ విజయరెడ్డి, డాక్టర్ సృజన, హెచ్ఈఓలు సాయిని వెంకటేశ్వర్లు, ప్రతాపగిరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు హరిప్రసాద్, మధు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మేడగోని రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్



**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:**రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ మేడగోని రాజయ్య సోదరి అరెల్లి మల్లేశ్వరి ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లద్నాపూర్ గ్రామానికి చేరుకుని మల్లేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేడగోని రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్, నాయకులు కాపరబోయిన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బర్ల కుమార్, తుమ్మల అశోక్, బడికెల శ్రీనివాస్, గెల్లు భార్గవ్, గొర్రె రవి, గొర్రె నాగరాజు, మేడగోని రాజీర్, చిప్ప రాజు, బేతు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# జాతీయ సైన్స్ సెమినార్‌లో సహస్రకు ప్రథమ బహుమతి



**వరంగల్, జోర్దార్ ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి జాతీయ సైన్స్ సెమినార్-2026 నిర్వహించారు.

**"ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047:** అవకాశాలు--సవాళ్లు" అంశంపై 18 పాఠశాలల విద్యార్థులు ప్రజెంటేషన్లు ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరు క్యాంప్‌కు చెందిన సహస్ర (గ్రైడ్ టీచర్ అనితా లత) ప్రథమ బహుమతి సాధించింది. తెలంగాణ మోడల్ పాఠశాల వంచనగిరికి చెందిన హుమెరా ఫిర్దౌస్ ద్వితీయ, జెడ్పీహెచ్ఎస్ బుల్లికుంటకు చెందిన ఎ. నైషిక తృతీయ బహుమతులు పొందారు. హరిప్రియ, సీహెచ్. రశ్విత కన్సోలేషన్ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి మహేష్ నాయక్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన సహస్ర ఈ నెల 29న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొననుంది. విజేతలకు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# మందుల తయారీ నుంచి ప్రజలకు చేరే వరకు ఫార్మసిస్టులదే కీలక పాత్ర

- ఔషధాల నాణ్యత, భద్రతపై అప్రమత్తత అవసరం
- ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా డా. మెరుగు రాధాకృష్ణ గౌడ్

**హనుమకొండ:** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ అబ్జర్వర్ డా. మెరుగు రాధాకృష్ణ గౌడ్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల తయారీ ప్రక్రియ నుంచి వాటిని ప్రజలకు సురక్షితంగా అందించే వరకు ఫార్మసిస్టులు వివిధ దశల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.
ఔషధాల తయారీలో ముడి పదార్థాల నాణ్యత, తయారీ ప్రక్రియ, నాణ్యత నియంత్రణ, నిల్వ, ప్యాకేజింగ్, లేబులింగ్ వంటి అంశాల్లో ఫార్మసీ నిపుణుల పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. తయారైన ఔషధాలు సరైన పరిస్థితుల్లో నిల్వ ఉండేలా చూడటం, వాటి నాణ్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవడం కూడా ఎంతో అవసరమన్నారు.
మందులు మెడికల్ షాపులు, ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు చేరే సమయంలో కూడా ఫార్మసిస్టుల బాధ్యత కొనసాగుతుందని తెలిపారు. రోగులకు మందుల వినియోగ విధానం, మోతాదు, సమయం, జాగ్రత్తలు, సంభవించే దుష్ప్రభావాలపై అవసరమైన అవగాహన కల్పించడం ద్వారా ఔషధాల సురక్షిత వినియోగానికి ఫార్మసిస్టులు దోహదపడుతున్నారని అన్నారు.
వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ వంటి మందులను స్వయంగా వినియోగించకూడదని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గడువు ముగిసిన మందులు, నాణ్యతపై అనుమానం ఉన్న మందులు వినియోగించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
మందుల నాణ్యత, భద్రత విషయంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించడంలో కూడా అవగాహన అవసరమని డా. రాధాకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు సురక్షితమైన ఔషధాలు అందేలా వైద్యులు, ఫార్మసిస్టులు, ఔషధ తయారీ సంస్థలు, నియంత్రణ సంస్థలు మరియు వినియోగదారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
"మందుల తయారీ నుంచి ప్రజల చేతికి చేరే వరకు ప్రతి దశలో నాణ్యత, భద్రత, బాధ్యత అత్యంత ముఖ్యం. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం" అని డా. మెరుగు రాధాకృష్ణ గౌడ్ అన్నారు.



డా. మెరుగు రాధాకృష్ణ గౌడ్
నేషనల్ అబ్జర్వర్
ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్
పి.ఎస్.ఎస్. ఫైనాన్స్ సెక్రటరీ

# 80 అడుగుల రోడ్డులోనే ఆర్‌ఓబీ నిర్మాణం



**గద్వాల, జోర్దార్ ప్రతినిది:** గద్వాల పట్టణంలో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి తెలిపారు. శుక్రవారం డీకే బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సెకండ్ రైల్వే గేట్ వద్ద ఆర్‌ఓబీ నిర్మిస్తారనే ప్రచారాన్ని నమ్మవద్దని, రైల్వే శాఖ వివరాల ప్రకారం కిలోమీటర్ 186/6-7 వద్ద ఉన్న 80 అడుగుల రోడ్డులోనే ఆర్‌ఓబీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి సర్వే ఆధారంగానే నిర్మాణ స్థలాన్ని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.
ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు రైల్వే నిబంధనల ప్రకారమే పనులు జరుగుతాయని స్పష్టం చేశారుసమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బండ్ల వెం కట రాములు, బలిగేర శివారెడ్డి, రవికుమార్ ఎక్బోటే, రజక జయశ్రీ, బాబుల్‌రెడ్డి, దేవాదాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన



**నర్సంపేట, జోర్దార్ ప్రతినిధి:** నర్సంపేటలోని స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు "మానసిక ఆరోగ్యం--అవగాహన" అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టీపీఏ) జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీలత ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థి దశలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పరీక్షల భయం, చదువులో ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను అధిగమించేందుకు క్రమశిక్షణతో కూడిన రోజువారీ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. మానసికంగా ఏదైనా సమస్య లేదా ఆందోళన ఎదురైతే భయపడకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సెలర్లతో సమస్యను పంచుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషీధర్ రెడ్డి



**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:** టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలో మృతి చెందిన గుర్రపు రాజగౌడ్ కుటుంబాన్ని, దుబ్యాల గ్రామంలో మృతి చెందిన దుగ్యాల జలపతిరావు కుటుంబాన్ని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషీధర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో పాలుపంచుకుని ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలిఫ్, జిల్లా నాయకుడు కూర సురేందర్ రెడ్డి, మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్, మండల నాయకులు గుండెబోయిన తిరుపతి, దుగ్యాల మధుకర్ రావు, సామిరావు, అనిల్, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డైరెక్టర్లు, జీఎంల ప్రత్యేక పూజలు



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు టి.ఆర్. కన్నన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, డాక్టర్ నగేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్ రీజియన్--2, డాక్టర్ ఐ. సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్ రీజియన్--1, అశోక్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్తో పాటు ఆర్జీ--1 జీఎం లలిత్ కుమార్, ఆర్జీ--2 జీఎం లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ--3 జీఎం మధుసూదన్ లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి వచ్చిన అధికారులకు ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంతి శర్మతో పాటు ఆలయ డైరెక్టర్లు, నిర్వాహకులు పూర్ణకుటుంబంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అధికారులు, జీఎంలను ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చిత్రపటాలను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యం గురించి అర్చకులు అధికారులకు వివరించారు. సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, నిత్యం భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ నరెడ్ల శ్రీనివాసరావు, రేణిగుంట రవి, మాటూరు సమ్మయ్య, ఓసీపీ--2 పీవో రాజశేఖర్, అధికారుల సంఘాల నాయకులు కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతికి తరలిరావాలి



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 27న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలకు పద్మశాలి కులబంధువులు, బీసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బండారి సదానందం కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శప్రాయులని, ఆయన ఆశయాలు, అడుగుజాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# నాయినేని రజిత కుటుంబాన్ని పరామర్శించిన రోంటాల సుహాసిని



**కమలాపూర్ జోర్దార్ ప్రతినిది:** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీర్తిశేషులు నాయినేని రజిత కుటుంబాన్ని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రోంటాల సుహాసిని మనోజ్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఉప్పల్ గ్రామం తన స్వగ్రామం కావడంతో కుటుంబంతో ఉన్న అనుబంధంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అద్భుతరావు రాజ్‌కుమార్, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జోర్దార్ క్లిక్



గుంతలమయమైన కరీంనగర్ బస్టాండ్ కార్గో పార్సిల్ వైపు దారి..

# ఉన్నత విద్య పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఐఐటి ఉన్నత విద్య ప్రవేశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ కొట్టాడ రవిశంకర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మకమైనటువంటి ఐఐటిలలో పీజీస్థాయి కోర్సుల్లో ప్రవేశం పొందడానికి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జామ్ చక్కటి వేదిక అని అన్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీ స్థాయి విద్యార్థులు జాం ప్రవేశ పరీక్షకు సరైన మార్గంలో సన్నద్ధులైనట్లయితే ఐఐటీల్లో ఉన్నత విద్య కోర్సుల్లో సులభంగా ప్రవేశం పొందవచ్చునని పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా జామ్ అప్లికేషన్ పరీక్ష విధానం సిలబస్ కట్ ఆఫ్ మార్కులు ఐఐటీ ల వారీగా అందుబాటులో ఉన్న కోర్సులు అర్హతలు మొదల వంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి కార్యక్రమాలు నిర్వాహకులుర డాక్టర్ పల్లవి డాక్టర్ మహిపాల్ రెడ్డి డాక్టర్ లింగారెడ్డి నరేందర్ ఓదెలు సుమలత రమ స్వప్న డాక్టర్ స్వరూప రాణి శ్రీధర్ రమేష్ అఖి ల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్ హాట్ మ్యాక్రోని

**కావలసిన పదార్థాలు**
మ్యాక్రోని: ఒక కప్పు, క్యాప్సికమ్: ఒకటి, ఉల్లిగడ్డ: ఒకటి, క్యాబేజీ తురుము: అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, టమాట ప్యూరీ: అర కప్పు, టమాట సాస్: ఒక టీస్పూన్, రెడ్ చిల్లీ పేస్ట్: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, మోజరిల్లా చీజ్: పావు కప్పు, పాలు: పావు కప్పు, మిరియాల పొడి: పావు టీస్పూన్, వెన్న: మూడు టేబుల్ స్పూన్లు, నిమ్మరసం: ఒక టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా

**తయారీ విధానం**
ముందుగా మ్యాక్రోనీని ఉప్పు, నూనె వేసిన నీళ్లలో పది నిమిషాలు ఉడికించి నీళ్లు వంపేసి.. పైనుంచి చల్లని నీళ్లు పోయాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి వెన్న వేయాలి. అది వేడయ్యాక తురిమిన వెల్లుల్లి, ఉల్లిగడ్డ ముక్కలు జోడించి వేయించాలి. బాగా వేగిన తర్వాత క్యాబేజీ, క్యాప్సికమ్ ముక్కలు వేసి మరో నిమిషం పాటు వేయించాక టమాట ప్యూరీ, టమాట సాస్, రెడ్ చిల్లీ పేస్ట్, మిరియాల పొడి, ఉప్పు కలపాలి. పాలు, చీజ్ తురుము, ఉడికించిన మ్యాక్రోని, నిమ్మరసం వేసి ఒక నిమిషం పాటు ఎక్కువ మంటపై కలుపుతూ ఉండాలి. పైనుంచి కొత్తిమీర తురుము చల్లుకుంటే రెడ్ హాట్ మ్యాక్రోని సిద్ధం

శనివారం,
సెప్టెంబర్ 26 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## తెలంగాణ వీర వనిత,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

# చాకలి ఐలమ్మ

తెలంగాణ నేలపై పుట్టిన ధీర వనిత,
అన్యాయానికి ఎదిరించిన వీరనారి ఐలమ్మ.
పేదల హక్కుల కోసం పోరాడిన సాహసం,
ఆమె అడుగుల్లో కనిపించింది ధైర్యం.
దొరల దౌర్జన్యాన్ని ధిక్కరించిన గళం,
రైతుల కోసం రగిలిన పోరాట జ్వాలం.
బలహీనులకు బలంగా నిలిచిన తల్లి,
తెలంగాణ గర్వించే వీర మహిళ ఐలమ్మ.
ఆమె పోరాటం తరతరాలకు స్ఫూర్తి,
ఆమె ధైర్యం మనందరికీ ఆదర్శం.
న్యాయం కోసం నిలబడే ప్రతి హృదయంలో,
ఎప్పటికీ వెలుగుతూనే ఉంటుంది ఐలమ్మ పేరు!



తెలంగాన సాయుధ పోరాటంలో మడమ తిప్పని పోరాట యోధురాలు ఆమె.ధీశాలి. గుండె ధైర్యము గల వీరనారి చిట్యాల ఐలమ్మ .వీరు సెప్టెంబరు 26, 1895 న జన్మించారు. చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణా వీరవనిత. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధట్టైర్య శాలి.వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.

అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంట నాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రణైతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. అందులో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు అయిలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్ముఖ్కు వ్యతిరేకంగా వచ్చింది.అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్ముఖ్ పట్వారిని పిలిపించుకొని, అయిలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాల పై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎరజ్రెండాను వీడలేదు. 'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధట్టైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలిన డకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు నిర్మించారు.వారి జయంతిని అధికారికముగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికముగా ఉత్తర్వులు జారీ చేసింది..వారి పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి.వారి చరిత్ర ని ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలి.

**(సెప్టెంబరు 26న చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా )**

కామిడి సతీష్ రెడ్డి
జడలపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.
9848445134 ...

# వరంగల్ విద్యాశాఖలో నిబంధనలకు తిలోదకాలు?

- **డీఈఓ కార్యాలయం చుట్టూ అక్రమ డెప్యూటేషన్ల ఆరోపణలు!**
- **బడుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయులు కార్యాలయాల్లో ఎలా?**
- **పాఠశాలల్లో నమోదు కావాల్సిన ముఖహాజరు కార్యాలయంలో ఎందుకు?**
- **పేద విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందంటూ విమర్శలు**

**వరంగల్ జోర్దార్ బ్యూరో:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో అమలవుతున్న విద్యా హక్కు నిబంధనలకు వరంగల్ జిల్లాలో విఘాతం కలుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి--ఉపాధ్యాయ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకోకుండా కొందరు ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు, కార్యాలయాలకు తాత్కాలిక విధుల పేరుతో పంపుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం తీరుపై ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ప్రధానోపాధ్యాయుల తాత్కాలిక విధులపై ప్రశ్నలు**

నిబంధనల ప్రకారం తాత్కాలిక విధులకు పంపే ప్రక్రియలో సంబంధిత అనుమతులు, అధికారిక ఉత్తర్వులు, పాఠశాలల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే నరక్కపేట ఎంపీపీఎస్కు చెందిన వేణుగోపాల్, సూరిపల్లి జెడ్పీహెచ్ఎస్కు చెందిన శ్రీనివాస్, ఊకల్ జెడ్పీహెచ్ఎస్కు చెందిన నాగేశ్వర్ తదితరుల విషయంలో తాత్కాలిక విధుల వ్యవహారంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న సమయంలో ఇతర చోట్ల విధులు కేటాయిస్తే విద్యార్థుల బోధనపై ప్రభావం పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పాఠశాలలో హాజరు.. కార్యాలయంలో నమోదా?**

మరోవైపు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నమోదుపైనా పలు ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఉపాధ్యాయుల హాజరు వారి పాఠశాలల పరిధిలో నమోదుకావాల్సి ఉండగా, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో హాజరు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయుల హాజరు కార్యాలయంలో ఎలా నమోదవుతోంది? దీనికి ఎవరి అనుమతి ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ ఎక్కడ?**

విద్యాశాఖలో నిబంధనల అమలు, ఉపాధ్యాయుల విధుల పర్యవేక్షణకు బాధ్యులైన అధికారులు ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ తాత్కాలిక విధుల పేరుతో ఇతర ప్రాంతాలకు పంపడం వెనుక ఉన్న కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

జిల్లాలో జరుగుతున్న తాత్కాలిక విధుల కేటాయింపులు, హాజరు నమోదు విధానంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని విద్యారంగ వర్గాలు కోరుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అధికారికంగా స్పందించి నిబంధనల ప్రకారం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అలాగే విద్యా హక్కు నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యారంగ వర్గాలు కోరుతున్నాయి.

# చొప్పదండి ఏ డి ఏ అతి ఉత్సాహం

- **90 శాతం సర్వే పూర్తి.. అయినా చర్యలేంటి?**
- **డిజిటల్ సర్వేలో 'దెబ్బ' ఏఈఓలకేనా?**
- **వాలంటీర్లు సర్వే చేయకపోతే 12 విస్తరణ అధికారులపై మెమోలు!**
- **పర్యవేక్షణ బాధ్యత ఎవరిది.. జవాబుదారీతనం ఎవరిపై?**

**(జోర్దార్ కరీంనగర్ కలెక్టరేట్ డెస్క్)**డిజిటల్ పంటల సర్వే వ్యవహారం కరీంనగర్ జిల్లాలో అధికార వర్గాల్లో హాట్టాపిక్గా మారింది. వర్షాల కారణంగా సర్వేలో ఇబ్బంది వల్ల వాలంటీర్లు సర్వే చేయని అంశంపై పర్యవేక్షణ లోపం ఉందంటూ ఏఈఓలకు మెమోలు జారీ చేయడం చర్చకు దారితీసింది.

| S.No | Name of the AEO | Name of the Revenue Village | DCS Progre[illegible] done on 25-[illegible] 2026 |
|---|---|---|---|
| 1 | G. Sampath | Chakunta | 0 |
| 2 | M. Kavitha | Rukmapur | 0 |
| 3 | A. Govardhan | Nagireddipur | 0 |
| 4 | | Islampur | 0 |
| 5 | V. Gopichand | Oddyaram | 0 |
| 6 | V. Sowmya | Sarvareddipalle | 0 |
| 7 | V. Saikrishna | Nyalakonda Palle | 0 |
| 8 | | Achampalli | 0 |
| 9 | G. Sumanjali | Koratpalle | 0 |
| 10 | K. Prasanna kumar | Sriramulapalle | 0 |
| 11 | T. Ananth Raj | Thirmalapur | 0 |
| 12 | | Chippakurthi | 0 |
| 13 | K. Ramesh | Kokkerakunta | 0 |
| 14 | R. Shirisha | Kistapur | 0 |
| 15 | V. Archana | Fakeerpet | 0 |
| 16 | | Vedira | 0 |

**పంటల సర్వే 90 శాతం పూర్తి.. అయినా 'మెమో' ఎందుకు?**

జిల్లాలో ఇప్పటికే దాదాపు 90 శాతం డిజిటల్ పంటల సర్వే పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన సర్వేను పూర్తి చేసేందుకు గడువు కొనసాగుతున్న సమయంలోనే ఏఈఓలకు మెమోలు జారీ చేయడంపై క్షేత్రస్థాయి అధికారులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**సర్వే చేయాల్సింది వాలంటీర్లు.. బాధ్యత మాత్రం ఏఈఓలదేనా?**

డిజిటల్ పంటల సర్వేలో వాలంటీర్ల పాత్ర ఉన్నప్పటికీ, వారు సర్వే చేయకపోవడంపై పర్యవేక్షణ బాధ్యతను ఏఈఓలపై మోపడం ఎంత వరకు సమంజసమనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది.

**మండల వ్యవసాయ అధికారులపై ఎందుకింత ఉదాసీనత?**

మండల స్థాయిలో వ్యవసాయ అధికారుల బాధ్యతలు, పర్యవేక్షణ అంశాలపై స్పష్టత ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే విస్తరణ అధికారులపై చర్యలు తీసుకోవడంపై కొందరు అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**'నడిచే ఎద్దునే పొడుస్తున్నారా?'**

ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే పనులు నిర్వహిస్తూ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్న ఏఈఓలపైనే చర్యలు తీసుకోవడం వెనుక కారణాలేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పనిచేస్తున్న వారిపైనే చర్యలా? అంటూ కొందరు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**డీలర్లపై ప్రేమ.. అధికారులపై క్రోధమా?**

డీలర్ల విషయంలో ఒక వైఖరి, క్షేత్రస్థాయి అధికారుల విషయంలో మరో వైఖరి ఎందుకన్న చర్చ కూడా అధికార వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.

**సెప్టెంబర్ 30 గడువు.. అక్టోబర్ 15కు పొడిగింపు!**

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తొలుత డిజిటల్ పంటల సర్వేకు సెప్టెంబర్ 30 వరకు గడువు ప్రకటించగా, ఇటీవల రైతు నేస్తం కార్యక్రమంలో సర్వే గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది.

**గడువు పెంచిన వేళ.. మెమోల మంట ఎందుకు?**

సర్వే గడువు పొడిగించిన నేపథ్యంలో, ఇప్పటికే దాదాపు 90 శాతం సర్వే పూర్తయిన పరిస్థితుల్లో ఏఈఓలకు మెమోలు జారీ చేయడంపై అధికార వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**పర్యవేక్షణలో ఎవరి బాధ్యత ఎంత?**
**మెమోలకు ఎవరు బాధ్యులు?**
**వాలంటీర్ల వైఫల్యానికి ఏఈఓలే బాధ్యులా..**

# వయోవృద్ధుల హక్కులపై అవగాహన కల్పించాలి



- **కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,జోర్దార్ ప్రతినిధి:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వృద్ధుల సంక్షేమం, సంరక్షణ, హక్కులపై రూపొందించిన 'ఎల్డర్ గైడ్' అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యలు, భద్రత, సంక్షేమం, చట్టబద్ధమైన హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వయోవృద్ధులను గౌరవంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అవసరమైన సేవలు వృద్ధులకు సకాలంలో అందేలా సంబంధిత శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

కార్యక్రమంలో సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రాజయ్య, టాస్క్ అధికారి కౌసల్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యుడు జీవన్ రాజు, ఓల్డ్ ఏజ్ హోం అధ్యక్షుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దీన్దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:**పండిట్ దీన్దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మొక్కలు నాటారు. దేశానికి, యువతకు దీన్దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంట సంపత్, కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ, ఇల్లందుల ప్రణీత్, కుసుమ సమ్మయ్య, బొడిగె రాధా, శ్రీనివాస్, రామచంద్రం, విజయ్, రాజ్కుమార్, రమేష్, సాయిరాం, ఐలయ్య, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాటకు అవగాహన సదస్సు




- **జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు గేట్-జామ్ 2027పై సదస్సు**

**(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు గేట్,జామ్-2027 ప్రవేశ పరీక్షలపై ఈ నెల 26న మధ్యాహ్నం 1:30 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు.

ఈ సదస్సుకు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ రవిశంకర్ కొట్టడ వనరుల వ్యక్తిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల డిగ్రీ విద్యార్థులు సైతం పాల్గొనవచ్చని తెలిపారు.

గేట్, జామ్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించడం ద్వారా దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీలలో పీజీ విద్యనభ్యసించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# భారత్ వర్సెస్ వెస్టిండీస్ సిరీస్‌కు రంగం సిద్ధం..




ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను టీమ్ ఇండియా 3-0 తేడాతో క్లైవసం చేసుకుంది. ఇప్పుడు స్వదేశంలో వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 17 మధ్య భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ సిరీస్‌కు సంబంధించిన వన్డే, టీ20 జట్లను ఇప్పటికే ప్రకటించింది. వెస్టిండీస్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డే ఈ నెల 27న త్రివేంద్రం వేదికగా జరగనుంది. రెండో వన్డే 30వ తేదీన గుహటిలో, చివరిదైన మూడో వన్డే చండీగఢ్‌లో జరగనుంది. ఈ వన్డే మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయి. ఎక్కువమంది చదివినది: ాఖుఎ ×అఎఖు: అందరికీ న్యాయం చేశారు.. కానీ, ఆ ఒక్కడినే ఎందుకు బలి చేశారు గంభీర్ జీ..!టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్‌ఆ తర్వాత, టీ20 సిరీస్ అక్టోబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. తొలి టీ20 మ్యాచ్ లక్నో వేదికగా అక్టోబర్ 6న, రెండో టీ20 అక్టోబర్ 9న రాంచీలో, మూడో టీ20 అక్టోబర్ 11న ఇండోర్‌లో, నాలుగో టీ20 అక్టోబర్ 14న హైదరాబాద్‌లో, చివరిదైన ఐదో టీ20 అక్టోబర్ 17న బెంగళూరులో జరగనుంది. ఈ టీ20 మ్యాచ్‌లన్నీ రాత్రి 7:00 గంటలకు మొదలవుతాయి. ఈ మ్యాచ్‌లను టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో, ఓటీటీలో జియో హాట్‌స్టార్‌లో వీక్షించవచ్చు.

# ఆయన 12వేల పరుగులు చేసిన తోపేమో.. నా ముందు మాత్రం ఓ బచ్చా.. ఏకంగా 16 సార్లు షాకిచ్చా..




సౌతాఫ్రికాతరపున సుదీర్ఘకాలం పాటు అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పేస్ దిగ్గజం డేల్ స్టెయిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో సుమారు ఏడు వందల వికెట్లను సాధించి అగ్రశ్రేణి బౌలర్‌గా నిలిచాడు. తన 15 ఏళ్ల ప్రయాణంలో ఎంతోమంది దిగ్గజ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన ఈ స్పీడ్ గన్, రిటైర్మెంట్ తరువాత ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మాజీ సహచర ఆటగాడు వెర్నాన్ ఫిలాండర్ తో మాట్లాడిన సందర్భంగా, ప్రస్తుత వయసులో కూడా తాను మళ్లీ బౌలింగ్ చేయడానికి ఇష్టపడే ఒక్కే ఒక్క బ్యాటర్ ఎవరనే ప్రశ్నకు ఆయన పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్ పేరును బదులిచ్చాడు.క్రికెట్ ప్రపంచంలో హాఫజ్ వర్సెస్ స్టెయిన్ పోరు ఒకానొక దశలో అత్యంత ఏకపక్షంగా సాగిందని చెప్పవచ్చు. డేల్ స్టెయిన్ బౌలింగ్‌లో హఫీజ్ అనేకసార్లు ఇబ్బంది పడుతూ తక్కువ పరుగులకే వెనుదిరిగాడు. 2013లో జరిగిన సౌతాఫ్రికా పర్యటనలోనూ హాఫీజ్ వికెట్ పడినప్పుడు స్టెయిన్ మైదానంలో నవ్వుతూ కనిపించిన దృశ్యాలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. స్టెయిన్ వేసిన ప్రమాదకరమైన డెలివరీలను ఎదుర్కోవడంలో హాఫీజ్ తీవ్రంగా తంటాలు పడ్డారు. గణాంకాల ప్రకారం అన్ని ఫార్మాట్లలో కలిపి హఫీజ్‌ను స్టెయిన్ 15 సార్లు ఔట్ చేయడం గమనార్హం. ఇందులో ఒక్క టెస్టు క్రికెట్‌లోనే 8సార్లు ఆయనను బోల్తా కొట్టించాడు.టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ మహ్మద్ హఫీజ్ పాకిస్థాన్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకరిగా గుర్తింపు పొందాడు. 2007 ప్రారంభ టీ20 ప్రపంచకప్ ఫైనల్ చేరిన జట్టులో ఆయన కీలక సభ్యుడిగా ఉన్నాడు. అలాగే 2017లో ఇంగ్లండ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ జట్టులోనూ తన వంతు పాత్ర పోషించాడు. టెస్టులు, వన్డేలు, టీ20లు అన్ని ఫార్మాట్లలో కలిపి ఆయన పన్నెండు వేలకు పైగా

# చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన రో-కో జోడీ..




భారత క్రికెట్ జట్టు శుభమన్ గిల్ కెప్టెన్సీలో వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య సెప్టెంబర్ 27 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ వన్డే సిరీస్ భారత జట్టుకు మాత్రమే కాకుండా, స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు ఎంతో ప్రత్యేకమైనదిగా నిలవనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు అరుదైన మైలురాళ్లను అధిగమించేందుకు కేవలం అతి కొద్ది దూరంలో నిలిచారు. దీంతో ఈ సిరీస్‌పై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుటీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో చారిత్రాత్మక మైలురాయికి అడుగు దూరంలో నిలిచాడు. ఇప్పటివరకు 314 వన్డే మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 14,941 పరుగులు సాధించాడు. వన్డేల్లో 15,000 పరుగుల మార్క్‌ను చేరుకోవడానికి ఆయనకు కేవలం 59 పరుగులు మాత్రమే అవసరం. ఈ సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఈ ఫీట్‌ను సాధిస్తే, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ప్రపంచ బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.12 వేల పరుగుల రికార్డుమరోవైపు భారతీయ డాషింగ్ ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మరో అద్భుతమైన రికార్డుకు చేరువయ్యాడు. ఇప్పటివరకు 288 వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 11,895 పరుగులు పూర్తి చేశాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల క్లబ్‌లో చేరడానికి ఆయనకు మరో 105 పరుగులు కావాలి. ఇప్పటివరకు ప్రపంచ క్రికెట్ చరిత్రలో కేవలం ఆరుగురు బ్యాటర్లు మాత్రమే 12 వేలకు పైగా వన్డే పరుగులు సాధించారు. ఇప్పుడు రోహిత్ శర్మ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధమవుతుండటం భారత క్రికెట్ అభిమానులకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది.చారిత్రాత్మక సిరీస్‌గా భారత్ -- వెస్టిండీస్ సమరంసెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ రికార్డులను మొదటి మ్యాచ్‌లోనే సాధిస్తే, ఈ సిరీస్ భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు ఈ సీనియర్ ఆటగాళ్ల అనుభవం ఎంతో ఉపయోగపడనుంది. విండీస్ గడ్డపై లేదా స్వదేశంలో జరిగే ఈ మ్యాచ్‌లలో రో-కో జోడీ ఏ విధంగా రాణిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# పసిడి ప్రియులకు షాక్.. మళ్లీ ఆకాశాన్ని తాకుతున్న ధరలు..!



. ధరలు ఒక్కసారిగా పతనం
గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.బంగారం ధరలు ఇవే..
-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది.-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి.వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్దిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది.-హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది.-ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

# SBI కస్టమర్లకు షాక్.. అక్టోబర్ 1 నుంచి కొత్త విత్‌డ్రా రూల్స్!




అక్టోబర్ 15వ తేదీ నుండి ఖూ× పై ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దానికి ముందే దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×) అక్టోబర్ 1, 2026 నుండి అమలులోకి వచ్చేలా తన కొంతమంది కస్టమర్ల కోసం నగదు ఉపసంహరణ నిబంధనలను మార్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దేశించిన ఉచిత పరిమితికి మించి నగదు ఉపసంహరించుకుంటే కస్టమర్లు ఇకపై అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×)లో ఖాతా ఉండి, మీరు తరచుగా ాూవీలు లేదా ఇతర మార్గాల ద్వారా నగదు ఉపసంహరించుకుంటున్నట్లయితే, డబ్బు విత్‌డ్రా చేసే ముందు కొత్త నిబంధనలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ఈ మార్పు ఎస్‌బీఐ ఖాతాదారులందరికీ వర్తించదు. ఈ నియమం ప్రత్యేకంగా బ్రాంచుల ద్వారా తెరిచిన బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (దీూదీణ) ఖాతాలు ఉన్న కస్టమర్లకు వర్తిస్తుంది. అక్టోబర్ 1వ తేదీ నుండి ఏమేమి మారబోతున్నాయో, నగదు ఉపసంహరణపై విధించే ఛార్జీల గురించి తెలుసుకుందాం.నెలలో ఎన్ని సార్లు ఉచితంగా నగదు ఉపసంహరణ లభిస్తుంది? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ప్లాట్‌ఫారమ్ 'ు'లో ఒక పోస్ట్‌లో ాదీ× దీూదీణ ఖాతాదారులకు ప్రతి నెలా పరిమిత సంఖ్యలో ఉచిత నగదు ఉపసంహరణలకు అనుమతి ఉందని పేర్కొంది. అయితే, అక్టోబర్ 1వ తేదీ తర్వాత నెలకు నాలుగు నగదు ఉపసంహరణల వరకు ఉచితంగానే ఉంటాయి. అంటే, నాలుగు సార్లు నగదు ఉపసంహరించుకోవడానికి అదనపు ఛార్జీ ఉండదు. అయితే, మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ నగదు ఉపసంహరించుకుంటే, అదనపు లావాదేవీ ఛార్జీలు విధించవచ్చు.4 సార్లు వరకు ఉచితంగా నగదు విత్‌డ్రా4 లావాదేవీల తర్వాత ప్రతి అదనపు నగదు ఉపసంహరణకు రూ. 15 ఛార్జీ విధించవచ్చు.
దీనితో పాటు వర్తించే జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.సులభంగా చెప్పాలంటే, మీరు మీ ఖాతా నుండి నెలకు నాలుగు సార్లు ఉచితంగా నగదు తీసుకోవచ్చు. కానీ ఈ పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేస్తే మీ జేబుపై అదనపు భారం పడుతుంది.డిజిటల్ లావాదేవీలపై ఛార్జీ ఉంటుందా?ఎస్‌బిఐ బ్యాంక్ ప్రకారం, ఈ మార్పు డిజిటల్ లావాదేవీలపై ప్రభావం చూపదు. అంటే వినియోగదారులు మునుపటిలాగే ఉచిత డిజిటల్ చెల్లింపులు కొనసాగించవచ్చు. అలాగే

# ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారికి బిగ్ అలర్ట్.. వచ్చేఏడాది నుంచి కొత్త రూల్స్..!




ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారి సంఖ్య పెరిగిపోతుంటుంది. ఇప్పుడు పండల సీజన్ల నేపథ్యంలో ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లలో భారీ ఆఫర్లు ఉంటాయి. అయితే ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అందులో మీ పేరు, ఫోన్ నంబర్, డెలివరీ చిరునామా, లాగిన్ వివరాలు, చెల్లింపు సమాచారం ఉండవచ్చు.జనవరి 2027 నుండి అమల్లోకి రానున్న భారతదేశపు కొత్త వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను మరింత పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నిబంధనలు ధరల నిర్ణయం, విక్రేత వెల్లడింపులు, సెర్చ్ ర్యాంకింగ్‌లు, ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్‌లు, వినియోగదారుల డేటా, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో అవసరాలను కఠినతరం చేస్తాయి.పండుగ సీజన్ అయినా లేదా ఏదైనా సాధారణ రోజు అయినా, ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో కనిపించే "బంపర్ సేల్స్" "భారీ డిస్కౌంట్లు" వంటి ట్యాగ్‌లు తరచుగా మనల్ని ఆకర్షిస్తాయి. కానీ చాలాసార్లు, ఈ ఆఫర్లు కేవలం కంటికి కనిపించే మాయగానే మిగిలిపోతాయి. ఇప్పుడు, ఇ-కామర్స్ కంపెనీల ఈ మోసాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ "వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026ంను జారీ చేసింది. ఇవి జనవరి 1, 2027 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయి. డిజిటల్ మోసాల నుండి వినియోగదారులను రక్షించడం ద్వారా స్వచ్ఛమైన మరియు పారదర్శకమైన ఇ-కామర్స్ వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త నిబంధనల యొక్క ప్రధాన ఉద్దేశ్యం.2025 సంవత్సరపు గణాంకాలను పరిశీలిస్తే, జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (చీజు)లో మొత్తం 17.71 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో 29 శాతం (సుమారు 5.11 లక్షలు) కేవలం ఈ-కామర్స్ రంగం నుంచే వచ్చాయి. పెరుగుతున్న వినియోగదారుల ఆందోళనలకు ప్రతిస్పందనగా, అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు చీజు వ్యవస్థతో అనుసంధానం కావడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇది వినియోగదారుల సమస్యల వేగవంతమైన పరిష్కారానికి దోహదపడుతుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం


# చిట్టి గౌనులో గ్లామర్ అరాచకం.



బుల్లితెరపై తన నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో విశేషమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్న నటి తేజస్విని గౌడ. ప్రముఖ బుల్లితెర నటుడు, బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి భార్యగా కూడా ఆమె తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితురాలు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తేజస్విని, తన లేటెస్ట్ ఫొటోషూట్‌లు, పర్సనల్ లైఫ్ విశేషాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చి ంది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే తేజస్విని ఇటీవల పర్పుల్ కలర్ మోడర్న్ గౌనులో చేసిన ఫొటోషూట్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంతో పద్ధతిగా కనిపించే ఈ చిన్నది, ఈ రకమైన వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో చాలా క్యూట్‌గా, గ్లామరస్‌గా దర్శనమిచ్చింది. లూజ్ హెయిర్, సింపుల్ మేకప్, ఆకట్టుకునే నవ్వుతో ఇచ్చిన భంగిమలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బుల్లితెర సీరియళ్ల ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్న తేజస్విని, నిత్యం డిఫరెంట్ ఫ్యాషన్ శైలులను ట్రై చేస్తూ ట్రెండీ లుక్స్‌లో అలరిస్తుంటుంది. ఒకవైపు ట్రెడిషనల్ వేర్‌లో పద్ధతిగా కనిపిస్తూనే, మరొకవైపు వెస్టర్న్ గౌన్లలో ఎంతో అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొడుతోంది. ఈ లేటెస్ట్ క్యూట్ పిక్స్ చూసిన అభిమానులు, నెటిజన్లు "బ్యూటిఫుల్", "చాలా క్యూట్‌గా ఉన్నారు" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. బుల్లితెర సీరియళ్ల ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్న తేజస్విని, నిత్యం డిఫరెంట్ ఫ్యాషన్ శైలులను ట్రై చేస్తూ ట్రెండీ లుక్స్‌లో అలరిస్తుంటుంది. ఒకవైపు ట్రెడిషనల్ వేర్‌లో పద్ధతిగా కనిపిస్తూనే, మరొకవైపు వెస్టర్న్ గౌన్లలో ఎంతో అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొడుతోంది. ఈ లేటెస్ట్ క్యూట్ పిక్స్ చూసిన అభిమానులు, నెటిజన్లు "బ్యూటిఫుల్", "చాలా క్యూట్‌గా ఉన్నారు" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి క్రేజ్ ఉన్న తేజస్విని, తమిళ టెలివిజన్ పరిశ్రమలో పలు ప్రముఖ సీరియళ్లలో నటించి మెప్పించారు. ముఖ్యంగా జీ తమిళం ఛానల్‌లో ప్రసారమైన 'విద్యా రాణి' కుటుంబ ప్రేక్షకులను

# సాయి దుర్గ తేజ్‌ను కాపాడిన అబ్దుల్ ఫర్హాన్ ఇప్పుడేం చేస్తున్నాడు



టాలీవుడ్ సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్ ఐదేళ్ల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. 2021 సెప్టెంబరులో బైక్ పై వెళు తున్న ఆయన ప్రమాదవశాత్తూ కింద పడ్డాడు. ఈ యాక్సిడెంట్ లో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చాలా రోజుల పాటు ఆస్పత్రి బెడ్ పైనే ఉండిపోయాడు. ఆ తర్వాత దేవుడి దయతో పూర్తిగా కోలుకున్నారు. ఈ నేపథ్యంలో యాక్సిడెంట్ జరిగి ఐదేళ్లు పూర్తి కాగా మరోసారి ఆ చేదు సంఘటనను గుర్తు చేసుకున్నాడు సాయి దుర్గ తేజ్. ఈ నేపథ్యంలో .. 'రీబర్త్ డే' అంటూ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడీ మెగా మేనల్లుడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇదే క్రమంలో కొందరు నెటిజన్లు యాక్సిడెంట్ సమయంలో సాయి దుర్గ తేజ్ ను కాపాడిన అబ్దుల్ సయ్యద్ ఫర్హాన్ ప్రస్తావనను తీసుకొచ్చారు. వీటికి స్పందించిన సుప్రీం హీరో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ పెట్టాడు. 'సయ్యద్ అబ్దుల్ ఫర్హాన్ గురించి అడుగుతున్న వారందరికీ నేను చెప్పేది ఏంటంటే.. నేను ఇప్పటికే అతనికి ఆర్థికంగా సాయం చేశాను. అలాగే, అతనికి కుటుంబ బాధ్యతలు ఉన్నందున తన పనిపై తాను దృష్టి పెట్టుకునేలా, తనను వేరే ఏ విధంగానూ డిస్టర్బ్ చేయవద్దని అతను కోరాడు. అందుకే ఈరోజు నా మెసేజ్ కేవలం నన్ను ఆశీర్వదించిన వారందరి కోసమే. ఇప్పుడు కొందరు డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్, ఇతర వ్యక్తుల గురించి నన్ను అడగొచ్చు. నాకు స్పృహ వచ్చిన తర్వాత పెట్టిన నా మొదటి వీడియోలోనే.. నా ఆరోగ్యం కుదుటపడేలా నాకు అండగా నిలిచి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలిపాను. అలాగే ఇప్పుడు నన్ను తిడుతున్న వారికి కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ ప్రేమ, దయ ఏ రూపంలో వచ్చినా దాన్ని స్వీకరించడానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను' అని రాసుకొచ్చాడు సాయి దుర్గ తేజ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. అంతకు ముందు రీ బర్త్ అంటూ షేర్ చేసిన పోస్ట్ లో '.. 'సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం ఇదే రోజున నాకు నా కుటుంబ సభ్యులతో పాటు ఫ్రెండ్స్ సపోర్ట్‌తో నాకు జీవితంలో రెండో ఛాన్స్ లభించింది. మీ సపోర్ట్‌లో ప్రతి ఒక్కటీ



# దసరా, హిట్ 3 రికార్డులు బద్దలు.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ కొట్టిన ప్యారడైజ్

నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ది ప్యారడైజ్ బాక్సాఫీస్ దగ్గర భారీ ఓపెనింగ్ అందుకుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిలీజ్‌కు ముందు నుంచే అడ్వాన్స్ బుకింగ్స్‌తో హైప్ క్రియేట్ చేసిన ఈ సినిమా.. తొలిరోజు వసూళ్లలోనూ తన సత్తా చాటింది. తాజా సమాచారం ప్రకారం ది ప్యారడైజ్ ఇండియాలో తొలిరోజు ఇప్పటివరకు రూ.34.65 కోట్ల నెట్ వసూళ్లు సాధించిందని తెలుస్తుంది. ఈ కలెక్షన్స్ ఇంకా ఫైనల్ కాకపోవడంతో ఫస్ట్ డే పూర్తయ్యే సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ది ప్యారడైజ్ తొలి రోజు వసూళ్లు నాని గత సినిమాల ఓపెనింగ్ రికార్డులను దాటేశాయి. ఇప్పటివరకు నాని కెరీర్‌లో మంచి ఓపెనింగ్స్ అందుకున్న దసరా, హిట్: 3 కేస్ సినిమాలను కూడా ఈ మూవీ దాటేసింది.సీరియల్‌లో సింపుల్ లుక్స్.. సోషల్ మీడియాలో మాత్రం రచ్చ రచ్చ.. ఈ అమ్మడు ఎవరో తెలుసా.?దసరా తొలి రోజు సుమారు రూ.23.20 కోట్ల వసూళ్లు సాధించగా, హిట్: 3 కేస్' ఫస్ట్ డే దాదాపు రూ.21 కోట్ల రేంజ్‌లో వసూళ్లు రాబట్టింది. ఈ నేపథ్యంలో ది ప్యారడైజ్ ఓపెనింగ్ నానికి కొత్త బెంచ్‌మార్క్‌గా నిలిచింది. ది ప్యారడైజ్‌కు తెలుగు మార్కెట్‌లోనే అత్యధిక రెస్పాన్స్ లభించిందని తెలుస్తుంది. తాజాగా సమాచారం ప్రకారం తెలుగు వెర్షన్ ద్వారా రూ.25.10 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. హిందీలో రూ.1.82 కోట్లు, తమిళంలో రూ.1.02 కోట్లు నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నాని క్రేజ్, భారీ థియేట్రికల్ రిలీజ్, ముందస్తు బుకింగ్స్ సినిమాకు భారీ ఓపెనింగ్ రావడానికి రిలీజ్‌కు ముందే 'ది ప్యారడైజ్' అడ్వాన్స్ బుకింగ్స్ భారీ స్థాయిలో నమోదయ్యాయి.16 ఏళ్లకే చేదు అనుభవం.. బీ గ్రేడ్ సినిమాలు..! అప్పుడు తినడానికి తిండి లేక తిప్పలు.. ఇప్పుడు వందల కోట్లకు మహారాణిదసరా తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో ది

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో హీరోయిన్ డింపుల్ హయాతి



టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయాతి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కెరీర్ ప్రారంభంలో కొన్ని చిన్న సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ గద్దలకొండ గణేశ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అందులో ఆమె నటించిన స్పెషల్ సాంగ్ సూపర్ హిట్ గా నిలిచింది. దీని తర్వాత పలు సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించిందీ అందాల తార. అయితే ఎందుకో స్టార్ డమ్ తెచ్చుకోలేకపోయింది. ఈ ఏడాది ప్రారంభంలో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో హీరోయిన్ గా కనిపించింది డింపుల్. ఇప్పటివరకు తన అందం, డ్యాన్స్ తో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్ గా తిరుమలలో తన అద్భుతమైన క్లాసికల్ డ్యాన్స్‌తో భక్తులను మైమరిపించింది. కూచిపూడి నృత్యం చేసి అందరి మన్ననలు అందుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి,అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంది డింపుల్. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కాగా హీరోయిన్ డింపుల్ హయాతి గల్ఫ్ (2017) సినిమాతో నటిగా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత అభినేత్రి 2, గద్దలకొండ గణేశ్, యురేకా, ఖిలాడీ, రామబాణం, దిల్ మార్, అత్రంగిరే (హిందీ), వీరమే వాగై సూదం (తమిళ్), భర్త మహాశయులకు తదితర సినిమాలు డింపుల్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ 'భోగి' అనే చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది డింపుల్. ఇందులో శర్వానంద్ హీరోగా నటిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రిలీజ్‌కు ముందే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లోకి 'రాకా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'రాకా'. హాలీవుడ్ రేంజ్ లో సోషియో ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ సంస్థ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఇప్పుడు రిలీజుకు ముందే ఈ సినిమా హిస్టరీ క్రియేట్ చేసింది. 'రాకా' టీమ్ 37 మంది నటీనటులను ఏకకాలంలో చిత్రీకరించి, రియల్-టైమ్‌లో అత్యధిక మంది కదలికలను క్యాప్చర్ చేసిన సినిమాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఓ స్పెషల్ ఈవెంట్ నిర్వహించింది. ఇందుకు సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ 'రాకా'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."రాకా' గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో ఎక్కినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా ఒక రిమార్కబుల్ ఫీట్ సాధించినందుకు మేము చాలా గర్వపడుతున్నాం. ఇది వరల్డ్ సినిమాకి ఒక కొత్త బెంచ్ మార్క్ సెట్ చేస్తుంది. అందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. రాకాతో కేవలం ఇండియన్ స్టాండర్డ్స్ మాత్రమే కాదు, గ్లోబల్ స్టాండర్డ్స్ లిమిట్స్ సెట్ చేస్తున్నాం. మాకు ఈ అరుదైన గౌరవాన్ని ఇచ్చినందుకు 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'కు నేను థ్యాంక్స్

# బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224